






# మనం

## నల్లగొండ

### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 21 | జూన్ | 2026 | పేజీలు 7 | www.manamepaper.com


## మహిళలు ఆర్థికంగా సంపన్నులైతేనే

# రాష్ట్రం సుసంపన్నం

### మంత్రి సీతక్క

మహిళలు ఆర్థికంగా సంపన్నులైతే , రాష్ట్రం సుసంపన్నంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం ఆలేరు లో మంత్రి దనసరి.సీతక్క ఆలేరు మండల కేంద్రం లో నూతన దుర్గా భాయ్ మహిళా శిశు వికాస కేంద్రం ప్రారంభోత్సవానికి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి , శాఖ మంత్రి శ్రీమతి దనసరి.సీతక్క, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామే రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి , జిల్లా అనురాగ్ జయంతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 20 (మనం న్యూస్) : మంత్రి మాట్లడుతూ అంగన్వాడీ టీచర్స్ కి గతంలో లేని విధంగా 61 సంవత్సరం వచ్చిన వారిని రిటైర్డ్ చేయడం జరిగింది. అంగన్వాడి టీచర్ల సమస్యలను

- మిగతా 2లో..



## ఎత్తిపోతల పనులు

# వేగవంతం చేయాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన మంత్రి

సూర్యాపేట జిల్లాచింతలపాలెం మండలం లోని బుగ్గ మాధవరం వద్ద 394 కోట్ల రూపాయలతో 14 వేల ఎకరాలకు సాగు నీరు అందించే రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం పనులను శనివారం రాష్ట్ర నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ముందుగా మంత్రి అండర్ గ్రౌండ్ నందు పంపు హౌస్ పనులను పరిశీలించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ కృష్ణా నది నుండి 236 క్యూసెక్కుల నీటిని, ఎత్తిపోసేలా ప్రాజెక్టు రూపకల్పన చేశామని,122 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోసే అత్యాధునిక పంపిణీ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.

మేళ్లచెరువు జూన్ 20 మనం న్యూస్ : ప్రాజెక్టు నిర్మాణంలో నాలుగు భారీ పంపులు, మూడు వర్టికల్ టర్బైన్ పంపులు ఏర్పాటు చేశామని మంత్రి అన్నారు. దాదాపు 22 కిలోమీటర్ల ప్రెషర్ మెయిన్ పైప్ లైన్ లో ఇప్పటివరకు 14 కిలోమీటర్ల ఫ్యాబ్రికేషన్ పూర్తి చేశామని ఆరు కిలోమీటర్ల మేర పైపులైన్ వేసినట్లు మంత్రి తెలిపారు. 1300 మీటర్ల అప్రోచ్ ఛానల్లో 400 మీటర్ల మేర భూ తవ్వకాలు కొనసాగుతున్నాయని, ప్రతివారం స్వయంగా పనుల పురోగతిని సమీక్షిస్తానని మంత్రి అన్నారు. కృష్ణా నది మీద నిర్మిస్తున్న రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం, ప్రాజెక్ట్

- మిగతా 3లో..

## డిజిటల్ లిటరసీ ఏఐ నైపుణ్యంతో

# ఉజ్వల భవిష్యత్తు

### ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణతో నాణ్యమైన విద్య

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

కోదాడ జూన్ 20 (మనం న్యూస్) డిజిటల్ లిటరసీ, ఏఐ కోర్సు శిక్షణ నైపుణ్యంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలో ఈఎంసీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు 9,10 వ తరగతి తరగతి విద్యార్థుల

- మిగతా 2లో..









# మహిళలు ఆర్థికంగా సంపన్నులైతేనే రాష్ట్రం సుసంపన్నం

మొదటి పేజీ తరువాయి

తెలుసుకొని వాళ్ల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.ముఖ్యమంత్రి ఆలోచన మేరకు ఆడపడుచులకు పెట్రోల్ బంకులు, గోడౌన్, సోలార్ ప్లాంట్ లు మహిళ లకే ఇవ్వాలను ముఖ్యమంత్రి గారి ఆలోచన అని అన్నారు. గతంలో 60 సంవత్సరాలు దాటిన మహిళలకు సమ భావన సంఘంలో చోటు ఉండేది కాదని, ఇప్పుడు 60 సంవత్సరంములు దాటినా వారికి మహిళ సంఘము ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి ఆడబిడ్డల గురించి అలోచించి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు.మహిళా సంఘములో ఉండి మహిళ లోన్ తీసుకొని చనిపోతే రెండు లక్షల లోన్ భీమా సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. మహిళల కోసం 5 లక్షలు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది, రాష్టంలో 61 వేలకోట్లరూపాయలు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.మహిళ సంఘాలకు ఆలేరు నియోజకవర్గానికి 1250 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వడం జరింగిందని మంత్రి తెలిపారు . మహిళలు బస్సు కి ఓనర్ చేయాలనే ఉద్దేశంతో, డ్రైవింగ్ శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 67 లక్షల మంది మహిళా సంఘాలలో ఉన్నారని, అందులో 12 లక్షల మందికి చదువు రానివారు ఉన్నారని, ఆరు లక్షల మందికి అమ్మకి అక్షరమాల క్రింద చదువు చెప్పించి, పదవ తరగతి లో ఉత్తీర్ణత సాధించరాని తెలిపారు.




భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఆలేరు పట్టణంలో దుర్గా భాయ్ మహిళా శిశు వికాస కేంద్రం ఏర్పాటు చేసుకోవడం ఇది మహిళలందరికీ కూడా స్వయం ఉపాధికి ఒక మంచి ఆలోచన చేసినటువంటి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. మహిళల కోసం ఇంత మంచి సెంటర్ ఏర్పాటు చేయడం మహిళలందరినీ ఒక శక్తివంతమైన చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని తదనుగుణంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను అనే ఒక నినాదంతో ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తూ ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరున ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కోటి మంది మహిళలను కోరీశ్వరులను చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళకు ఉపాధి కల్పించి ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ప్రభుత్వ విప్ ,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం తీసుకొచ్చిన మహిళల పేరునే ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇంట్లో మహిళా ఆర్థికంగా బలోపేతం అయ్యి ఉంటే ఇంట్లో కుటుంబ సభ్యులందరూ ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం పెద్ద పీట వేసి మహిళలు కట్టిన రుణాలు వడ్డీ రుణాలగా తిరిగి మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. గత ప్రభుత్వం మహిళలను ఏ విషయాలలోనూ పట్టించుకోలేదని అదే ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం వచ్చిన తరవాత మహిళా ఆత్మ గౌరవాన్ని పెంచుతూ ప్రతి సంక్షేమ కార్యక్రమం మహిళలతోనే మొదలు పెట్టడం జరుగుతుందన్నారు. మహిళలు బలోపేతం అవ్వడానికి ఆర్టీసీ బస్సు ఓనర్లుగా ప్రభుత్వం మహిళలకు బస్సులు ఇవ్వడం జరిగిందన్నారు. ఆలేరు పట్టణాన్ని అన్ని విధులుగా అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు హామీ ఇచ్చారు. రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండు శోభారాణి మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో ఇంత మంచి దుర్గ భాయ్ మహిళ శిశు వికాస భవనం మహిళల కొరకు కట్టించినందుకు ముందుగా పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల పై ప్రత్యేక దృష్టి పెట్టి మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, మహిళలకు ఈ కేంద్రంలో వివిధ రకాల శిక్షణ తరగతులు నిర్వహించి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా ఉపయోగించి మరెన్నో సదుపాయాల కల్పన చేయాలన్నారు. 194 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 4,21,00,000 శ్రీనిధి బ్యాంకు లింకేజీ చెక్ ను అందజేశారు. 621 స్వయం సహాయక సంఘాలకు 58,58,25,000/- బ్యాంకు లింకేజీ చెక్ ను మహిళలాసంఘాల సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







# డిజిటల్ లిటరసీ ఏఐ నైపుణ్యంతో ఉజ్వల భవిష్యత్తు

కోసం ఈనెల 15 నుండి 20వ తేదీ వరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక డిజిటల్ లిటరసీ, ఏఐ కోర్సు శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏఐ కోర్సు సిలబస్ పుస్తకాలతో కంప్యూటర్ ఆపరేటింగ్, చాట్ జిపిటి, ఏఐ స్కిల్స్ అప్లికేషన్, డిజైన్ థింకింగ్, మేకింగ్ ఆఫ్ కోడింగ్, పెయింటింగ్, విషయాలను విద్యార్థులు నేర్చుకోవడం వలన సబ్జెక్టు విషయాలకు అన్వయించుకుని,



సాఫ్ట్వేర్ రంగంలో ఉజ్వల భవిష్యత్తును సాధించవచ్చునని పేర్కొన్నారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులను ప్రత్యేకంగా కంప్యూటర్ విభాగంనకు సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని విద్యార్థులతో పరిశీలించి, ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టినారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసినారు. పాఠశాలలో జరుగుతున్న నూతన అడ్మిషన్ల డెస్క్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, తాసిల్దార్ సంతోష్ కిరణ్ , ఎం ఈ ఓ సలీం షరీఫ్,పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి. మార్కండేయ, డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణ మాస్టర్స్ ధీరజ్, రవితేజ, నాని, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పనులు వేగవంతం చేయాలి



మొదటి పేజీ తరువాయి

మొత్తం ఖర్చు 394 కోట్లు కాగా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4 మండలాలలో 14,100 ఎకరాలకు సాగునీరు, అందించడం జరుగుతుందని అన్నారు. మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామంలో 2494 ఎకరాలకు, రామాపురం గ్రామమునకు 3826 ఎకరాలకు, చింతలపాలెం కు 149 ఎకరాలకు, దొండపాడు గ్రామమునకు 1589 ఎకరాలకు, కోదాడ మండలం గణపవరం గ్రామంనకు 2437 ఎకరాలకు, కూచిపూడి గ్రామంనకు 1060 ఎకరాలకు, ఎర్రవరం, రామలక్ష్మి పురం, బిక్య తండా గ్రామాలకు1634 ఎకరాలకు, తొగర్రాయి గ్రామంనకు 831 ఎకరాలకు, అలాగే చిలుకూరు మండలం నకు 80 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. దీని కొరకు 35 ఎకరాల రైతుల భూములను కొనుగోలు చేసి, వారికి నష్టపరిహారంగా 17 కోట్ల 50 లక్షలు చెల్లించడం జరిగిందని, ఇట్టి ప్రాజెక్టును నాణ్యతతో ఎటువంటి లోపాలు లేకుండా త్వరగా పూర్తి చేయాలని మంత్రి గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కే నరసింహ, ఇరిగేషన్ ఎస్సి నాగభూషణం, డిసిసి జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, వంగవీటి రామారావు, సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


### గ్రామాల రోడ్లకు మహర్దశ : మంత్రి ఉత్తమ్

చింతలపాలెం జూన్ 20 (మనం న్యూస్) : చింతలపాలెం మండల కేంద్రంలో రూ 10 కోట్లతో నిర్మాణం చేసిన మేళ్లచెరువు నుండి చింతిర్యాల వరకు బిటి.డబుల్ రోడ్డుకు శనివారం రాష్ట్ర నీటిపారుదల ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన చింతలపాలెం మండలంలో గతంలో రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు సరిగ్గా లేవని ఇప్పుడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్, తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం మంజూరు చేయడం జరిగినది పనులు పూర్తికావస్తునందున త్వరలో ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలకు రోడ్లు మంజూరు చేయడం జరుగుతుందని అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా మండలంలోని చాలా గ్రామాలకు సాగునీరు అందించడం జరుగుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఆర్ అండ్ బి ఎస్ సి సీతారామయ్య, చింతలపాలెం తాసిల్దార్ డిసిసి జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సర్ పై అవగాహన

తిరుమలగిరి జోన్ 21 (మనం న్యూస్) : తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోని రైతు వేదికలో మండలంలోని అన్ని గ్రామాల బూత్ లెవెల్ ఏజెంట్లకు ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) పైన అవగాహన కార్యక్రమాన్ని శనివారశీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ బి. హరి ప్రసాద్ మాట్లాడుతూ సర్ ప్రక్రియను చాలా జాగ్రత్తగా, అన్ని వివరములను సేకరించాలని 2002 ఓటర్ లిస్టును, ప్రస్తుత హోటల్ లిస్టును దగ్గర పెట్టుకొని మ్యాపింగ్ చేయాలని, చనిపోయిన, గ్రామంలో లేని వారిని డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించాలని సూచించారు. ఈనెల 26 నుండి వచ్చేనెల 24 వరకు ఎనిమిరేషన్ ఫారం లను పంపిణీ చేసి తిరిగి ఓటర్ల నుండి తీసుకొని వాటిని జాగ్రత్తగా పరిశీలించి వాటిని ఆన్లైన్లో నమోదు చేయాలని బి ఎల్ ఓ లకు సూచించామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని చాలా ప్రాముఖ్యతగా గుర్తించి అందరూ సహకరించాలని అందుకు గాను రాజకీయ పార్టీల బూతు లెవెల్ ఏజెంట్లు గ్రామంలో బూత్ లెవెల్ అధికారులకు సహకరించాలని కోరారు. శిక్షణలో డిప్యూటీ తహసిల్దార్ జాన్ మహమ్మద్, సూపర్వైజర్లు అనిత ,సుభద్ర, కిషన్ స్థానిక సర్పంచ్ పాల్గొన్నారు.



## కోదాడ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

కోదాడ, జూన్ 20(మనం న్యూస్) : రెవరెండ్ పాస్టర్ కే శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక గుడిబండ రోడ్ లో గల బేతేలు గాస్పెల్ చర్చి నందు తెలంగాణ రాష్ట్రభారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్ ఏ జే సామ్యేలు పాల్గొని పాస్టర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెవరెండ్ పాస్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రైస్తవుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వేలకోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్న తమ అభిమాన నాయకుడు ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని ప్రజలకు సేవలు అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని ప్రభువైన యేసుక్రీస్తు పేరట ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పాస్టర్ల దీవెనలు అందజేశారు. పాస్టర్ పి సైమన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు బ్రదర్ రామారావు, సెక్రెటరీ కొర్నేలు, కోదాడ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, ఫోర్ కమిటీ వర్కింగ్ చైర్మన్ పాస్టర్ వి శ్రీనివాస్ గౌడ్, చీఫ్ కోఆర్డినేటర్ పాస్టర్ రూపస్ నాయక్, యూత్ నియోజకవర్గ ప్రెసిడెంట్ పాస్టర్ సురేష్, ట్రెజరీ పాస్టర్ పాల్ చారి వివిధ మండలాల అధ్యక్షులు కోదాడ పాస్టర్ ఏసుబాబు, నడిగూడెం పాస్టర్ గాబ్రియేలు, చిలుకూరు పాస్టర్ అబ్రహాము, కోదాడ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జోషఫ్ రాజు, సెక్రెటరీ పాస్టర్ అమేస్, స్టెఫెన్ సంతోష్ పాల్ కిషోర్, ఏనోస్ తదితరులు పాల్గొన్నారు.






## బాల్య మిత్రుల ఆర్థిక సాయం

తిరుమలగిరి జూన్21 (మనం న్యూస్) : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 పదవ తరగతి బాల్యమిత్రుడు సంకేపల్లి సోమిరెడ్డి ఇటీవల మృతి చెందారు. వారి కుమారుడు రిత్విక్ రెడ్డి కి బాల్య మిత్రులందరికీ రూ 30000 లు ముప్పైవేల ఆర్థిక సహాయం అందజేశారు. సోమిరెడ్డి కుటుంబాన్ని విమర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు దుంపల కృష్ణారెడ్డి, పయంల వెంకన్న, బేతు ఎర్ర య్య, కొంపెల్లి బుచ్చిమల్లు గౌడ్, మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మంత్రి ఉత్తమ్, కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలు

సూర్యాపేట టౌన్, జూన్ 19 మనం న్యూస్: రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డిల జన్మదిన వేడుకలను పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రెడ్ హౌస్) లో ఆ పార్టీ రాష్ట్ర , జిల్లా, మండల నాయకులు , కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, జిల్లా కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భైరు వెంకన్న గౌడ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు వేములకొండ పద్మ, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, 33వ వార్డు స్థానిక కౌన్సిలర్ నాగుల వాసు, మున్సిపల్ కౌన్సిలర్లు సయ్యద్ తన్వీర్ హుస్సేన్, చిలుముల సునీల్ రెడ్డి, వల్దాసు లక్ష్మీ శ్రీనివాస్(రెబల్), కుంభం రాజేందర్,గుణగంటి హేమ సతీష్, పిల్లల భవాని రమేష్ నాయుడు, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు పిడమర్తి నాగరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు అక్కినేపల్లి జానయ్య, గడ్డం వెంకన్న, సాజిద్ ఖాన్, చెంచల నిఖిల్, నరేందర్ నాయుడు, మన్సూర్(ఆర్ట్), ఇజ్రార్ అహ్మద్, నీడ్స్ సాజిద్, గుణగంటి సైదులు, సతీష్, నిరన్, సీతారాం పాల్గొన్నారు.




## ప్రైవేట్ స్కూళ్లల్లో ఫీజులను నియంత్రించాలి : బీఆర్ఎస్వీ

తుంగతుర్తి: జూన్ 20 ,(మనం న్యూస్) : ప్రైవేట్ స్కూళ్లల్లో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నాయకులు ఎంఈఓ బోయిని లింగయ్యకు వినతిపత్రం అందించారు. మధ్యతరగతి, పేద విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక ఉపశమనం కలిగించడమే లక్ష్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు తమిళనాడు తరహాలో తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ నాయకులు తడకమళ్ళ రవికుమార్, గునిగంటి సంతోష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతకుంట్ల మనోజ్, గోపగాని రమేష్ గౌడ్, బొజ్జ సాయికిరణ్, కొండగడుపుల వెంకటేష్, కొండగడుపుల శ్రీకాంత్, తడకమళ్ళ మధు తదితరులు పాల్గొన్నారు.

## నాడు దేశ సేవ లో ఖ్యాతి గాంచిన సైనికుడు ఉత్తమ్

# నేడు ప్రజా సేవలో అలుపెరుగని ఉత్తమ్

**కోదాడ, హుజూర్ నగర్ నియోజక వర్గాల ప్రగతి భాగ్య విధాత ఉత్తమ్**

**ప్రజాసేవ శ్వాస గా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మంత్రి ఉత్తమ్**

**అభివృద్దే ఆయన ఆశయం.. జనం మాటే ఆయన బాట**

**రైతుల పాలిట బాంధవుడు, ప్రాజెక్టుల అపర భగీరధుడు మంత్రి ఉత్తమ్**

**మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు**



కోదాడ, జూన్ 20(మనం న్యూస్): కోదాడ హుజూర్నగర్ నియోజక వర్గాల ప్రగతి భాగ్య విధాత ఉత్తమ్ అని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. శనివారం ఎర్నేని నివాసం వద్ద రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానుల మధ్య నిర్వహించి మాట్లాడారు. నాడు దేశ సేవ లో ఖ్యాతి గాంచిన సైనికుడు ఉత్తమ్ నేడు ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చి జీవితాన్ని ప్రజల కు త్యాగం చేస్తున్నారన్నారని అన్నారు. మంత్రి వర్గం లో కీలక శాఖలు చేపట్టి రాష్ట్రం లో అభివృద్ధి నీ పరుగులు పెట్టిస్తు ప్రభుత్వం లో కీలకంగా మారిన అగ్రనేత ఉత్తమ్ అన్నారు. భారీ నీటి పారుదల శాఖ మంత్రి గా రైతుల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సాగునీరుకు ఇబ్బందులు కలుగకుండా ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి చేస్తున్న అపర భగీరదుడు ఉత్తమ్ అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి గా రాష్ట్రం లో ఏ ప్రభుత్వం చేపట్టని పథకం సన్న బియ్యం పథకం అమలు చేస్తూ పేదల ఆకలి తీరుస్తున్న అన్నదాత ఉత్తమ్ అన్నారు. కోదాడ హుజూర్ నగర్ నియోజక వర్గాలు రెండు కళ్ల లా భావిస్తూ రెండు నియోజక వర్గాల్లో రోడ్లు, విద్యా, వైద్య, విద్యుత్,సాగు నీరు, తాగు నీరు, విద్యుత్ సదుపాయాల కోసం వేల కోట్ల రూపాయలు మంజూరు చేయించిన అభివృద్ధి ప్రదాత అన్నారు. ప్రజలే కుటుంబంగా భావించి దంపతులు ఇద్దరు రాజకీయాల్లో రాణిస్తూ ప్రజల గుండె ల్లో నిలిచారని కొనియాడారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజక వర్గాల్లోనే కాదు సూర్య చంద్రులు ఉన్నంత వరకు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి ల పేరు రాష్ట్ర మొత్తం ఉంటుందన్నారు. ఉన్నత విద్యలు అభ్యసించి నేడు రాష్ట్రాన్ని దేశంలో ఆదర్శం గా నిలుపుతున్న అపర మేధావి ఉత్తమ్ అన్నారు. దేశ విదేశాలు పర్యటించి రాష్ట్ర గొప్ప తనాన్ని ప్రపంచానికి చాటిన అగ్ర నాయకుడు ఉత్తమ్ అన్నారు. భగవంతుని ఆశీస్సులతో భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాక్షించారు.కాగా వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ భారీగా నినాదాలు చేశారు. పట్టణం లో భారీ కట్ అవుట్ లు కట్టి ఉత్తమ్ జన్మ దినం పండుగ లా చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచి ఎర్నేని వెంకటరత్నంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోనాయకులు అల్తాఫ్ హుస్సేన్, కోటిరెడ్డి, పాశం శీను, తోట జ్యోతి, నాగేంద్రమ్మ, నేహా నాజ్, ఉప్పుగల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఫయాజ్, కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు, మైలార్శెట్టి భాస్కర్, ఒంటిపులి శ్రీనివాస్, లైటింగ్ ప్రసాద్, కాజా, వేమూరి సతీష్, చందు నాగేశ్వరరావు, నెమ్మది దేవమణి ప్రకాష్ బాబు, మాతంగి శైలజ, కెజ్జమ్మ తదితరులు ఉన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ



సూర్యాపేట జూన్ 20 (మనం ప్రతినిధి)జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ ఆదేశాల మేరుకు జిల్లా వ్యవసాయా అధికారి శ్రీధర్ రెడ్డి, తుంగతుర్తి ఏ డి ఏ. రమేష్ బాబు మండల వ్యవసాయ అధికారిని శనివారం మద్దిరాల మండలంలొ ని స్వర్ణ ఫర్టిలైజర్ పేష్టిసిడ్స్ షాప్ ని తనిఖీ చేసారు. అధిక ధర కు యూరియా విక్రయించు నందు స్వర్ణ ఫర్టిలైజర్, పేష్టిసిడ్స్ షాప్ లైసెన్స్ ను సస్పెండ్ చేయడం జరిగింది. ఫర్టిలైజర్ డీలర్స్ ఎవరైనా రైతుల నుంచి అధిక ధరలు విక్రయిస్తే వారి పై చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా ను అందజేయడానికి ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది.సూర్యాపేట జిల్లాలో 18,845 మెట్రిక్ టన్నుల యూరియా నేటి వరకు నిల్వ ఉంది మరియు వాగన్ ల ద్వారా రోడ్ మూవ్మెంట్ ద్వారా యూరియా నిరంతరం సరఫరా అవుతుంది కాబట్టి రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు అవసరం మేరకు మాత్రమే యూరియా ని కొనుగోలు చేయాలి. రైతులకు సరిపడా యూరియా అందించడానికి ప్రభుత్వం అన్ని రకాల చెర్యలు తీసుకుంటుంది. ఫర్టిలైజర్ బుకింగ్ అప్ ద్వారా రైతులు విడతల వారీగా యూరియా బుక్ చేసుకొని తీసుకెళ్ళాలని తెలియజేసారు.



## ట్రినిటీలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, జూన్ 20(మనం న్యూస్) : చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో శనివారం ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగా డే ఆకారంలో విన్యాసాలు వేశారు. విద్యార్థులు వేసిన వివిధ యోగాసనాలు పలువురిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ కేవీబీ.కృష్ణారావు మాట్లాడారు. యోగాను ప్రపంచానికి తెలియజేసిన ఘనత భారతదేశానికే దక్కుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

తిరుమలగిరి జూన్ 21 (మనం న్యూస్): తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై నరేష్ మాట్లాడుతూ నాడు దేశ సరిహద్దుల్లో శత్రువులకు సింహస్వప్నంగా నిలిచిన జవాన్ నేడు తెలంగాణ రైతన్నల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడు ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్న గొప్ప నాయకుడు ఉత్తమ కుమార్ రెడ్డి అన్నారు. తిరుమలగిరి ప్రాంతంలోని కొన్ని గ్రామాలకు సాగునీరు కోసం దేవాదుల ప్రాజెక్టు ద్వారా మండలాన్ని సశ్య శ్యామలం చేయాలని త్వరితగతిన పనులు పూర్తి చేస్తున్న రైతు బంధువు, ప్రజానాయకుడు. ఉన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు ఎర్ర యాదగిరి సర్పంచులు ధరావత్ చిరంజీవి, భూక్య బిక్కు నాయక్, భాష మల్లా భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ చెరుకు వేణుగోపాల్ రావు, గాదరబోయిన ఉప్పలయ్య, సైదులు, మున్సిపల్ కౌన్సిలర్ కన్నబోయిన మల్లయ్య, పట్టణ కాంగ్రెస్ నాయకులు ఎల్సోజు నవీన్, గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు సుధాకర్, జాటుతూ మోహన్, కాంగ్రెస్ నాయకులు బేతు సోమయ్య, లక్ష్మయ్య, రమేష్, కొమ్ము ప్రవీణ్, గుగులోతు శ్రీను, సురేష్, ఎర్ర నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# మచ్చలేని మహానేత ఉత్తమ్

**కోదాడ హుజూర్ నగర్ నియోజక వర్గాల అభివృద్ధికి పట్టు విడవని విక్రమార్కుడు**

**బాషబోయిన భాస్కరరావు**

కోదాడ, జూన్ 20(మనం న్యూస్) : కోదాడ హుజూర్ నగర్ రెండు నియోజకవర్గాల ప్రగతి భాగ్య విధాత ఉత్తమ్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు బాషబోయిన భాస్కర్ రావు అన్నారు. భాస్కరరావు ఆధ్వర్యంలో శనివారం పట్టణములోని స్థానిక బాసుమియా కూరగాయల మార్కెట్ వద్ద మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాడు దేశ సేవలో ఖ్యాతి గాంచిన సైనికుడుగా నేడు ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చి జీవితాన్ని ప్రజలకు త్యాగం చేస్తున్నారని తెలిపారు. మంత్రిగా రాష్ట్రంలోను ఎమ్మెల్యేగా తన సొంత నియోజకవర్గాం తో పాటు కోదాడ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి నీ పరుగులు పెట్టిస్తు ప్రభుత్వం లో కీలకంగా మారిన అగ్రనేత ఉత్తమ్ కుమార్ రెడ్డి అని గుర్తు చేశారు. భారీ నీటి పారుదల శాఖ మంత్రి గా రైతుల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సాగు నీరు ఇబ్బందులు కలుగకుండా ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి చేస్తున్న అపర భగీరదుడు ఉత్తమ్ అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి గా దేశంలో ఏ ప్రభుత్వం చేపట్టని సన్న బియ్యం పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తూ పేదల ఆకలి తీరుస్తున్న అన్న దాత ఉత్తమ్ అని కొనియాడారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజక వర్గాలు రెండు కళ్లలా భావిస్తూ రెండు నియోజక వర్గాల్లో రోడ్లు, విద్యా, వైద్య, విద్యుత్,సాగు నీరు, తాగు నీరు, విద్యుత్ ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణాలకు, సదుపాయాలకు వేల కోట్ల రూపాయలు మంజూరు చేయించిన అభివృద్ధి ప్రదాత అని తెలిపారు. ప్రజలే కుటుంబంగా భావించి దంపతులు ఇద్దరు రాజకీయాల్లో రాణిస్తూ ప్రజల గుండె ల్లో నిలిచారని కొనియాడారు. ఉన్నత విద్యలు అభ్యసించి నేడు రాష్ట్రాన్ని దేశం లో ఆదర్శం గా నిలుపుతున్న అపర మేధావి ఉత్తమ్ అన్నారు. దేశ విదేశాలు పర్యటించి రాష్ట్ర గొప్ప తనాన్ని ప్రపంచానికి చాటిన అగ్ర నాయకుడు ఉత్తమ్ అన్నారు. భవంతుని ఆశీస్సులతో భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బద్దం భద్రారెడ్డి, పంది తిరుపతయ్య, రాయపూడి వెంకటనారాయణ, బరపడ కోటేశ్వరరావు, నెట్టెం నాగేంద్రప్రసాద్, హనుమంతరావు, కంటూ నాగేశ్వరరావు, గుండ్లపల్లి ఎంకన్న, తాటికొండ నాగిరెడ్డి, గుడిపూరి పున్నయ్య, పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం అభిమానులకు మిఠాయిలను అందజేశారు

## స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని వినతి



చౌటుప్పల్, జూన్ 20(మనం న్యూస్) : స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలని కోరుతూ శనివారం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయంలో ఆ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షులు కందుకూరి కిశోర్‌కుమార్ మాట్లాడారు. కార్పొరేట్ వారు పెద్ద ఎత్తున పెట్టుబడులతో జువెల్లరీ షాపులు నెలకొల్పుతున్నారని తెలిపారు. మోసపూరిత ప్రకటనలు చేస్తూ స్వర్ణకారులను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకారులకు ఐదువేల రూపాయల పింఛన్ మంజూరుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధానకార్యదర్శి ముటుకులోజు శ్రావణ్‌కుమార్, కోశాధికారి చొల్లేటి లక్ష్మీనారాయణ, స్వర్ణకారులు కొండోజు సంతోష్‌కుమార్, చేపూరి బిక్షమాచారి, డీవీ.చారి, కూరెళ్ల పాండుచారి, పెరికేటి గోవర్ధన్, మల్లికార్జున్, నాగేశ్, శ్రీను, రాఘవ, అజయ్, విజయ్ పాల్గొన్నారు.

## గ్రీన్‌గ్రోవ్‌లో యోగా దినోత్సవ వేడుకలు



చౌటుప్పల్, జూన్ 20(మనం న్యూస్) : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో శనివారం ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించి సూర్య నమస్కారాలు, వివిధ యోగాసనాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ఛైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. చిన్నతనం నుండే విద్యార్థులు యోగాసనాలు అలవాటుచేసుకోవాలని సూచించారు. యోగాసనాలు చేయడం వల్ల భవిష్యత్తులో విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. విద్యార్థులు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని కోరారు. ఆరోగ్యకరమైన ఆర్గానిక్ ఫుడ్ తీసుకోవడం కూడా యోగాలో భాగమేనన్నారు. పాఠశాల డైరెక్టర్ ఎస్.లక్ష్మీ మాట్లాడారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికి యోగా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అమెరికన్ కాన్సులేట్ రోడ్డుకు ట్రంప్ పేరు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి

### సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం



చౌటుప్పల్, జూన్ 20(మనం న్యూస్) : హైద్రాబాద్‌లోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయం రోడ్డుకు అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయు యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్‌చేశారు. శనివారం పట్టణకేంద్రంలో సీఐటీయు మండల జనరల్‌బాడీ సమావేశం ఆ సంఘం జిల్లా కోశాధికారి ఎమ్‌డి.పాషా అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం కాన్సులేట్ రోడ్డుకు ట్రంప్ పేరు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ సీఐటీయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కార్మికులు, నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి బస్టాండ్ సమీపంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడారు. హైద్రాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలోని అమెరికా కాన్సులేట్ రోడ్డుకు ట్రంప్ పేరు పెట్టడం విచారకరమన్నారు. పాలస్తీనా, ఇరాన్‌లలో వేలాది మంది మరణానికి కారణమైన, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు కారణమైన ట్రంప్ పేరును పెట్టడం ఉపసంహరించుకోవాలన్నారు. నాయకులు జొన్నకంటి దేవయ్య, మాంద్ర శ్రీను, గుద్దేటి పాపయ్య, గడ్డం వెంకటేశ్, టీ.మల్లేశ్, కోళ్ల మల్లయ్య, ఎల్లయ్య, సంజీవ, నవనీత, పార్వతమ్మ, సుగుణమ్మ, జయమ్మ, బాలమ్మ పాల్గొన్నారు.



## బీరవల్లి భద్రారెడ్డి మృతి బాధాకరం :సర్పంచ్ శ్రీనివాస్

కోదాడ//నడిగూడెం 20(మనం న్యూస్): బీరవల్లి భద్రారెడ్డి అకాల మృతి బాధాకరమని గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ తెలిపారు. నడిగూడెం మండల కేంద్రానికి చెందిన బీరవలి భద్రారెడ్డి శనివారం అకాల మృతి చెందడంతో ఆయన నివాసంలో మృతుడి పార్థివ దేహం పై పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అందరితో కలగొలుపుగా ఉండే వ్యక్తి మరణించడం ఎంతో బాధించిందని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో వార్డు సభ్యులు దున్న లింగయ్య, నాయకులు యలక వెంకటరెడ్డి, కొప్పుల శేఖర్ రెడ్డి, రణబోతు శ్రీనివాస్ రెడ్డి, బీరవల్లి సురేందర్ రెడ్డి, షేక్ మౌలానా, బీరవల్లి తరుణ్ రెడ్డి, పాలకి రవి, వివిఎల్ఎల్ గౌడ్, కుటుంబ సభ్యులు కిరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సంస్థాన్ నారాయణపురం, జూన్ 20, మనం న్యూస్: స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకారుల సంఘం పిలుపుమేరకు శనివారం స్వర్ణకారుల సంఘం నాయకులు తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వర్ణకార మండల అధ్యక్షులు దాసోజు వెంకటాచారి మాట్లాడుతూ జీవో నెంబర్ 272 సవరణ చేసి దొంగ బంగారం రికవరీ కేసుల నుండి కాపాడాలన్నారు. 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకారులకు 5000 పెన్షన్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండోజు వెంకటేశ్వర్లు, కోశాధికారి కొండోజు భీష్మాచారి, ఉపాధ్యక్షులు రాచకొండ రమేష్, వజ్రాల వెంకటాచారి, సొల్లేటి యాదగిరి, రాచకొండ యాదగిరి, రాచకొండ నిరంజన్, కట్ల భాస్కరాచారి, కూరెళ్ళ జలంధర్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

కోదాడ, జూన్ 20(మనం న్యూస్): కోదాడ మున్సిపల్ క్రిస్టియన్ కోఆప్షన్ మాజీ సభ్యురాలు ఒంటిపాక జానకి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో క్రైస్తవుల సమక్షంలో పెద్ద ఎత్తున శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పాస్టర్ యేసయ్య మాట్లాడుతు వేలకోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి కోదాడ,హుజూర్ నగర్ రెండు యోజకవర్గాల్లో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్న తమ అభిమాన నాయకుడని కొనియాడారు. తను యవ్వన దశలో దేశ సేవలో సైనికుడిగా నేడు ప్రజాసేవలో అలుపెరగని మహా నాయకుడుగా ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోని నిండు నూరేళ్లు ప్రజా జీవితంలో నిలిచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని ప్రజలకు మరింతకాలం వారు సేవలు అందించాలన్నారు. బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ యేసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంపాటి పుల్లయ్య, గుండెపంగు రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాంబాబు, పాస్టర్లు రాజేష్, ప్రభుదాస్, సుధారాణి, సైమన్, దీప్తి తదితరులు పాల్గొన్నారు.



### రామాపురం ఉద్యోగ మిత్ర మండలి ఆధ్వర్యంలో

## మండల విద్యాధికారికి సన్మానం



చిలుకూరు జూన్ 20(మనం న్యూస్) : చిలుకూరు మండల విద్యాధికారిగా జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ నుండి బాధ్యతలను స్వీకరించిన జడ్పీహెచ్ఎస్ రామాపురం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్జీ శివ కుమారిని రామాపురం ఉద్యోగ మిత్ర మండలి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాయిలి రమేష్, షేక్ జబ్బార్, ఉపాధ్యక్షులు ఆరె నాగరాజు, వేమూరి జానకిరామ్, తిపిరిశెట్టి యల్లయ్య, ఆరె బాబు,యం.పాపారావు ఇతర ఉద్యోగులు అభినందనలు తెలియజేసి ఈ సందర్భంగా ఉద్యోగ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించటం జరిగింది.

# మానవ జీవన శైలిలో యోగా ఒక భాగం కావాలి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



భూదాన్ పోచంపల్లి,జూన్ 20 (మనం న్యూస్) : మా మానవ జీవన శైలిలో యోగా అనేది ఒక భాగం కావాలి అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు శనివారం ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ లో యోగా దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభం కాగా అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి వివిధ ఆసనాలు తో పాటు మెడిటేషన్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల బదుల్లో ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువాలు మెమెంటోలతో విద్యార్థులను సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగా ప్రతినిత్యం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉ ంటారని ప్రతి మనిషి జీవనశైలిలో యోగా నిత్య ప్రక్రియల ఉండాలని ఆయన అన్నారు. అనంతరం ఎన్నికైన కౌన్సిలర్లు అందరికీ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ అధ్యక్షుడు సీత భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ ,తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఎంపీడీవో విజయ, ఎస్సై భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్, పాక మల్లేష్ యాదవ్, యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతల రామకృష్ణ, ఉపాధ్యక్షులు లింగస్వామి, కడివేరు చంద్రశేఖర్, కోశాధికారి కొండమడుగు మల్లేష్, సహాయ కార్యదర్శులు దోర్నాల బాలరత్నం, రణం రాజశేఖర్, యోగ కన్వీనర్ భావన రాజు, కార్యవర్గ సభ్యులు దోర్నాల బాలరాజు, వీదం విష్ణు, కటిక ఐలయ్య, సీత జగదీష్, వ్యవస్థాపక సభ్యులు కేమ విష్ణుమూర్తి, చింతకింది కిరణ్, చిలువేరు బాల నరసింహ, సభ్యులు వీదం రామనాథ, ఈపురు ముత్యాలు, సంఘం చంద్రయ్య, కర్నాటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ అవగాహన సదస్సు



సూర్యాపేట టౌన్, జూన్ 20, మనం న్యూస్: సమగ్ర ఓటర్ సవరణ, పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదుపై శనివారం పట్టణంలోని సదాశివ రెడ్డి ఫంక్షన్ హాలులో సదస్సు కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సర్, పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదులపై అవగాహన కల్పించి, దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి గా కేసిఆర్ ను గెలిపించుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పాలన అధ్వాన పరిస్థితికి చేరిందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే హుజూర్‌నగర్ నియోకవర్గంలో ప్రజాపాలన చేపట్టాలన్నారు. ఇక్కడ పోలీస్ పాలన సాగుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, నాయకులు సంద్యాల దయాకర్ రెడ్డి, ఉప్పల ఆనంద్, జీడీ భిక్షం, తూడి నరసింహారావు, 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్, 41వ వార్డు ఇంచార్జ్ ఢిల్లీ పావనిఉపేందర్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా నాభి శిల ప్రతిష్ఠ

**బోనాలు ఎత్తున మహిళలు**

**సాంప్రదాయ నృత్యాలతో ఊరేగింపు**

**దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ**



పెన్ పహాడ్ జూన్ 20 (మనం న్యూస్): మండలంలోని న్యూ బంజారా హిల్స్ తండా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నాభి శిల (బొడ్రాయి) ప్రతిష్ఠ మహోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ధారావత్ కవిత రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికి బోనం చొప్పున మహిళలు బోనాలు ఎత్తి సాంప్రదాయ నృత్యాలు గిరిజనుల పాటల మధ్య ఊరేగింపుగా బయలుదేరి నాభిశిలకు నైవేద్యంగా సమర్పించారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా దాతల సహకారంతో అన్నప్రసాద్ వితరణను అందించారు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఈ నాభిశిల ప్రతిష్ఠాపన మహోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన బంధుమిత్రులు పూజలు నిర్వహించు కోవడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో ఉ పసర్పంచ్ బానోతు శివకృష్ణ నాయక్, ప్రముఖ వైద్యులు దారావత్ జగేందర్ నాయక్, ఇస్లావత మంగ్త ,సక్రమ నాయక్, కిషన్ నాయక్, శంకర్ నాయక్, రమేష్ నాయక్, సైదులు, సోమ్లు, వార్డు సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

పెన్ పహాడ్, జూన్ 20(మనం న్యూస్):ఎస్‌బిఐ యూనియన్ డే ను పురస్కరించుకొని ఎస్ బి ఐ ఎన్. అన్నారం బ్రాంచ్ తరపున గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కామ్రేడ్ వై. తారకనాథ్ జ్ఞాపకార్థం శనివారం బ్యాంకు తరపున రూ.5 వేల విలువైన పెన్నులు, వాటర్ బాటిళ్లు, పుస్తకాలు ఇతర విద్యా సామగ్రిని విద్యార్థులకు అందజేశారు విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని సర్పంచ్ మ-ంత్తినేని శ్రీనివాస్, పాఠశాలప్రధానోపాధ్యాయులు బి సక్రు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ క్యాషియర్ ఆర్. శ్రీకాంత్, ఫీల్డ్ ఆఫీసర్ పి. మధుకర్, పంచాయతీ కార్యదర్శి డి. నరేష్, బ్యాంకు సిబ్బంది ఎస్.కే. ఇర్ఫాన్(అసోసియేట్), ఎం. హేమలత(అసోసియేట్) తదితరులు పాల్గొన్నారు.



# నేడు కత్రం యంగ్ ఇండియా స్కాలర్ షిప్‌ల పంపిణీ



కోదాడ, జూన్ 20(మనం న్యూస్): నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థుల కోసం కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వారు ప్రకటించిన కత్రం యంగ్ ఇండియా మెరిట్ స్కాలర్ షిప్ ల పంపిణీ కార్యక్రమం జూన్ 21 ఆదివారం రోజు కోదాడలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం ఉదయం 10:30 గంటలకు కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారనీ, అలాగే కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కత్రం శ్రీకాంత్ రెడ్డి కూడా హాజరవుతున్నారనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి 2026 వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొత్తం 39 మంది విద్యార్థులకు రూ.4 లక్షల 20 వేల రూపాయల స్కాలర్ షిప్ అందించనున్నారు..అందులో భాగంగా మండల స్థాయి ర్యాంకర్లకు (37మంది) ఒక్కొక్కరికి రూ.10వేలు, నియోజకవర్గస్థాయి ర్యాంకర్లకు(ఇద్దరు) రూ.25వేల స్కాలర్ షిప్ అందించనున్నట్లు కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు కత్రం కిరణ్ రెడ్డి, ముత్తవరపు రామారావు, ముడియాల సత్యనారాయణ రెడ్డి, బుడిగ రామాంజనేయులు తెలిపారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగ

**మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోడి లింగయ్య**

పెన్ పహాడ్ జూన్ 20 (మనం న్యూస్):ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగ అద్భుతమైన సాధనమని అనాజిపురం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోడి లింగయ్య అన్నారు నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాఠశాలలో ముందస్తు యోగ డే నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు శారీరక విద్యా ఉపాధ్యాయులు నాగరాజు విద్యార్థులకు వివిధ యోగాసనాలను ప్రదర్శించి వాటి ప్రయోజనాలను వివరించారు. అనంతరం విద్యార్థులు ఉ త్సాహంగా యోగా సాధన చేసి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పై అవగాహన

**ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి ఎమ్మిరేషన్ ఫామ్ ఇవ్వాలి ఆర్డీఓ వేణుమాధవ్**



పెన్ పహాడ్ జూన్ 20 (మనం న్యూస్):మండలంలోని రైతు వేదికలో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పై తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఎల్ ఓ , బిఎల్ఏల అన్ని పార్టీల రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులకు శనివారం అవగాహన నిర్వహించారు ఈ అవగాహనకు ముఖ్య అతిధిగా విచ్చేసిన సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్ మాట్లాడుతూ 2002 తర్వాత ఓటర్ లిస్ట్ సవరణ జరగలేదని అందుకే ప్రభుత్వం ఓటర్ లిస్టు సవరణను చేపట్టిందని ఈనెల 25 నుండి వచ్చే నెల 24 వరకు ప్రతి ఇంటికి బియల్ఓలు వెళ్లి ఓటర్ ఎన్యుమరేషన్ పత్రాలను అందించడం జరుగుతుందని ఓటర్లు ప్రతి ఒక్కరు ఆ పత్రాలను సరిగా నింపి బి ఎల్ వో లకు తిరిగి అందించాలని పత్రాలు అందించే వరకు బిఎల్వోలు ప్రతి ఇంటికి మూడుసార్లు వెళ్తారని తెలిపారు సవరణలో భాగంగా వేర్వేరు చోట్ల ఉన్న ఓటర్లను వారి అడ్రస్ల ప్రకారం నమోదు చేయడంతో పాటు చనిపోయిన వారి పేర్లు, డబల్ నమోదైన వారి, పెళ్లి చేసుకొని వెళ్లిన వారి పేర్లు తొలగించడం జరుగుతుందని ఇందులో భాగంగా జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు క్లైములు, అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని సెప్టెంబర్ 28 వరకు నోటీసు దశ ఉంటుందని అక్టోబర్ 1న తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు ఈ సర్ ప్రక్రియకు బి ఎల్ ఏ లు సహకరించాలని వీరితోపాటు సూపర్వైజర్లు ఉంటారని తెలిపారు ఈ ప్రక్రియ అంతా పకడ్బందీగా నిర్వహించాలని కోరారు అనంతరం సర్ ప్రక్రియపై ట్రైనర్ ఉపాధ్యాయులు నల్ల శ్రీనివాసులు విచ్చేసిన ప్రతి ఒక్కరికి దృశ్యమాలిక రూపంలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ నవీన్, ఏ ఆర్ ఐ అజీజ్ ఉన్నిసా, సీనియర్ అసిస్టెంట్ రాధా, ఆయా గ్రామాల సర్పంచులు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, బిఎల్ఓ లు, బి ఎల్ ఏ లు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా మంత్రి ఉత్తమ్ పుట్టినరోజు వేడుకలు

నేరేడుచర్ల జూన్ 20 మనం న్యూస్ : రాష్ట్ర నేటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో అగ్రగామిగా నిలుపుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తూ వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చి నాణ్యతతో కూడిన పనులు చేపిస్తూ హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్నారనీ కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూకలసందీప్ కుమార్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు చలసాని శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి రాచకొండ అజయ్ కౌన్సిలర్లు బొలిశెట్టిలక్ష్మయ్య ఇంజమూరిశ్రీకాంత్ నన్నెపంగా శ్రీనివాస్ కోఆప్షన్ ఖాదర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జ్యోతి బాబు వల్లం చెట్ల రమేష్ బాబు చలసాని రాజీవ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రమాదేవి సర్పంచులు పోరెపల్లి సత్యనారాయణ బుర్రి శ్రీనివాస్ మాధవరెడ్డి మాజీ సర్పంచ్ చింతమల సైదులు ఆకారపు వెంకటేశ్వర్లు మార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీను కట్ల కృష్ణారావు కత్తి శ్రీనివాస్ రెడ్డి పాండు నాయక్ గుంటూరు శ్రీను నర్సిరెడ్డి పేరవాల్ రంగారెడ్డి అనంతు శ్రీనివాస్ కొత్తపల్లి సైదులు మోదాల వెంకట సైదులు కుంకుమోహన్ పగిడి నవీన్ కట్ల రాజీవ ఏడుకొండలు లీలామనుష్ రెడ్డి అఖిల్ భార్గవ్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై పై ఆరోపణలు అవాస్తవం

**ఎస్సై కి నాతో ఎలాంటి సంబంధం లేదు**

**కావాలని ఆరోపణలు చేస్తున్న తన భర్త సుధాకర్**

**వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని పిల్లలను తనను పట్టించుకోవడం లేదని ఆరోపణ**

**వాస్తవాన్ని వెల్లడించిన సుధాకర్ భార్య శ్రీదేవి**

**మా కుమారుడు సుధాకర్ కోడలును తీసుకెళ్లడం లేదు**

**వెల్లడించిన సుధాకర్ తల్లిదండ్రులు మంచా సైదమ్మ**



పెన్ పహాడ్ జూన్ 20 (మనం న్యూస్):తన భర్త సుధాకర్ స్థానిక ఎస్సై తనతో అక్రమ సంబంధం ఉందని సోషల్ మీడియాలో వెల్లడించిన సమాచారం అవాస్తవమని తనతో ఎస్సైకి ఎలాంటి సంబంధం లేదని తమ కుటుంబానికి ఎస్సై గోపికృష్ణ కుటుంబ స్నేహితుడు మాత్రమేనని అది కూడా తన భర్త సుధాకర్ 2013 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించేప్పుడు ఒకే బ్యాచ్ కి చెందిన వారని దాంతో తమ కుటుంబానికి స్నేహితులుగా ,స్నేహితుడే మాత్రమే ఉందని బాధితురాలు సునావత్ శ్రీదేవి తెలిపారు శనివారం ఈ సందర్భంగా ఆమె మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పలు విషయాలను వెల్లడించారు బేతవోలు సమీపంలోని కొమ్ముతండకు చెందిన తనను 12 సంవత్సరాల క్రితం తన భర్త సుధాకర్ ప్రేమ వివాహం చేసుకున్నారని తమకు ఇద్దరు పిల్లలు శ్రీహన్, ఇషిక జన్మించారని గత ఆరు ఏడు సంవత్సరాల క్రితం కానిస్టేబుల్ గా ఉంటూ ఎస్సై ఎగ్జామ్ రాసి మరో రౌండు రోజుల్లో శిక్షణకు వెళ్ళవలసి ఉండగా గంజాయి కేసులో పట్టుబడి తన ఉద్యోగం పోగొట్టుకున్నాడని అదేవిధంగా అదే వృత్తిలో కొనసాగుతున్న వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని తనను తీసుకెళ్లకపోవగా తన పిల్లలతో మండలంలోని న్యూ బంజర హిల్స్ తండలోని తన అత్తమామలు సునావత్ మంచ, సైదమ్మల దగ్గర నివాసం ఉంటుండగా రెండు సంవత్సరాలు నుంచి తనను పట్టించుకోకపోవడంతో తన వద్ద ఉన్న సెల్ ఫోన్లో తన భర్త సుధాకర్ కు సంబంధించిన అక్రమ సంబంధం ఫ్రూపులు ఉన్నందున ఫోన్ లాగేసుకున్నాడని ఇంట్లో గడవని పరిస్థితి ఉండడంతో తన కుటుంబంతో స్నేహ సంబంధం కలిగిన ఎస్సైని పాత సెల్ఫోన్ సహాయం కోరడం జరిగిందని ఆ ఫోన్ ను ఎస్సై తమ్ముడు తనకు ఇచ్చారని తిరిగి ఎస్ఐకే ఆ ఫోను ఇవ్వడం జరిగింది అన్నారు తనకు సహాయంగా ఉంటున్న అత్తమామలను కూడా తల్లిదండ్రులని కూడా చూడకుండా సుధాకర్ వేధింపులకు గురి చేసేవాడని తెలిపారు ఇలాంటి ఆరోపణలు చేయడానికి తన తమ్ముడి భార్య అంజలి, మెగ్యతండకు చెందిన రాజు, మరికొందరితో కలిసి తనకు సహాయం చేసిన ఎస్ఐ లాంటి మంచి వ్యక్తిపై ఆరోపణ చేయడం సరైనది కాదన్నారు ఇలాంటి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని తన కాపురాన్ని చక్కదిద్దాలని ఆమె రోదిస్తూ తెలిపారు సుధాకర్ తల్లిదండ్రులు మాట్లాడుతూ తన కోడలు శ్రీదేవిని పిల్లలను తన కుమారుడు సుధాకర్ పట్టించుకోకుండా రెండు సంవత్సరాలుగా హైదరాబాదులో కార్ నడుపుతూ వేరే మహిళతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడని ఆరోపించారు... దీంతో పిల్లలు దిక్కులేని వారు అవుతారని కోడల్ని పిల్లల్ని తన దగ్గరే నివాసం ఉంటున్నారని తెలిపారు.



## భక్తి శ్రద్ధలతో శ్రీశనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు

ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 20 (మనం బ్యూరో) : శ్రీ పరాభవ నామ సంవత్సరం నిజ జేష్ఠ మాసం షష్టి శనివారం, మఖ నక్షత్రము రోజున బిజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమ–ఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ... ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారనన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రిత్యా, గోచార రీత్యా, శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు, దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ, కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆనందకర బాల్యానికి కృషి చేయాలి

**పిల్లలపై జరిగే శారీరక, మానసిక, లైంగిక వేధింపులను ప్రతి ఒక్కరు అరికట్టాలి : చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యుడు రాజేంద్ర**

ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 20 (మనం బ్యూరో) : చిన్నారులపై జరిగే వివిధ రకాల అఘాయిత్యాలను నివారించేందుకు వారి ఆనందకరమైన బాల్యానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యుడు రాజేంద్ర అన్నారు. గద్వాల మండలంలోని గోనుపాడు గ్రామం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో "పిల్లలపై నేరాల నివారణ" అంశంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.